విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి: 1, సంచిక: 76 | volume: 1, Issue:76 | మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## పేద విద్యార్థుల భవిష్యత్తుపై సీఎం ఫోకస్



- హాస్టళ్లకు 60 కోట్ల కేటాయింపు...
- విద్యార్థుల సౌకర్యాలపై సీఎం రేవంత్ దృష్టి...
- హాస్టళ్లకు నిధుల వెల్లువ.. విద్యార్థుల్లో నూతన ఆశలు...
- సాంకేతిక పర్యవేక్షణతో పారదర్శకతకు బాట...
- మార్పు కోసం దృఢసంకల్పం...

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వసతి గృహాల అత్యవసర అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 60 కోట్ల రూపాయలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బందికి జీతాలు, మోటార్ల మరమ్మతులు, తక్షణ పరిష్కారం కావాల్సిన ఇతర పనులకు ఈ నిధులు వినియోగించే వీలుండనుంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంబంధిత శాఖల సీనియర్ అధికారులకు స్వయంగా అందజేశారు. సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో హాస్టళ్ల పరిస్థితులపై సీఎం ప్రత్యేకంగా చర్చించారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు, బోధన సిబ్బంది ముఖ గుర్తింపు వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు నుంచి, ఆహారం నాణ్యత వరకు ప్రతిదీ డేటా ఆధారంగా ఉండాలని ఆదేశించారు. "విద్యార్థులకు అందుతున్న పోషకాహారం ఎంత కేలరీలు ఇస్తోంది, అది ప్రామాణిక ప్రమాణాలకు సరిపోతుందా?" అనే అంశంపై ఖచ్చితమైన పర్యవేక్షణ అవసరమని సీఎం అన్నారు .

# మేడారం జాతరకు రూపురేఖలు మారుతున్నాయి



- రూ.251 కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం...

అశేష భక్తులు ఆరాధించే వన దేవతలైన శ్రీ సమ్మక్క - సారలమ్మ మేడారం జాతర ప్రాంగణం రూపురేఖలను మార్చే విధంగా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ మహాజాతరను కేవలం సీజనల్ ఈవెంట్‌గా కాకుండా శాశ్వత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ క్రమంలో మొత్తం రూ.251 కోట్ల నిధులతో రోడ్లు, పార్కింగ్‌లు, తాగునీటి సౌకర్యాలు, ఘాట్‌లు, శుచీకరణ నిర్మాణాలు, యాత్రికులకు శాశ్వత వసతి గృహాలు వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ బలరాం నాయక్, కలెక్టర్, ఎస్పీ, ఆలయ పురోహితులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర ప్రాంగణానికి చేసిన పర్యటన అనంతరం తొలిదశలో 101 కోట్ల మంజూరు కాగా, గతంలో ఆమోదించిన 150 కోట్లతో కలిపి మొత్తం నిధులను దశలవారీగా వినియోగించనున్నారు. ఇప్పటికే 71 కోట్లకు పైగా పనులకు టెండర్లు పిలవబడగా, వచ్చే 50 రోజుల్లో అన్ని పనులు వ్యవస్థబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ అయ్యాయి.ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ జాతర ప్రాంగణంలో గతంలో కోటి మందికి పైగా రద్దీ నమోదైంది. ఈసారి ప్రభుత్వం చేపడుతున్న సదుపాయాల విస్తరణతో భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గిరిజన మరియు గిరిజనేతర ప్రజల ఆరాధ్య స్థలంగా నిలిచే ఈ పవిత్ర క్షేత్రాన్ని శాశ్వత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క స్పష్టం చేశారు. "సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో మేడారాన్ని దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద గిరిజన జాతర కేంద్రంగా అంతర్జాతీయ పర్యాటక మ్యాప్‌లో నిలబెట్టడం మా లక్ష్యం" అని ఆమె తెలిపారు.

## కెనడాతో సంబంధాల బలోపేతంపై చర్చలు



- వాణిజ్యం నుంచి సాంకేతికత వరకు...

భారత ప్రతినిధి బృందం కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌ను ఆహ్వానిస్తూ కీలక చర్చలు జరిపింది. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు, సాంకేతిక రంగంలో భాగస్వామ్యం, శక్తి వనరుల మార్పిడి, వ్యవసాయ సహకారం, ప్రజల మధ్య అనుబంధాన్ని మెరుగుపరచే అంశాలపై విస్తృతంగా చర్చించుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కెనడాతో ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేసి పరస్పరాభివృద్ధికి దారితీసే విధంగా అనేక ప్రతిపాదనలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, శుభ్ర శక్తి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగంలో నూతన విధానాలపై సహకారం, ఇరు దేశాల ప్రజల మధ్య విద్యా అవకాశాలు, ఉపాధి మార్పిడి వంటి అంశాలు అందులో ఉన్నాయి. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశను చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో భారత్ వేగంగా ఎదుగుతున్న దేశంగా నిలుస్తుండగా, కెనడా పెట్టుబడులకు కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని భారత ప్రతినిధులు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా ఐటి, కృత్రిమ మేధస్సు, డిజిటల్ సేవలు, స్టార్టప్ రంగాల్లో భాగస్వామ్యం పెరిగితే ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు లాభం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, ఆధునిక పంట సాంకేతికత, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలపై కలిసి పనిచేయాలన్న సంస్కరణ ప్రతిపాదనలు కూడా చర్చించబడ్డాయి.

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్‌కు మద్దతివ్వండి

- ప్రజా పాలనతో సంక్షేమం మరింత వేగం...



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పటికే ప్రారంభమైన సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు వెళ్లాలంటే అధికార పార్టీకి బలమైన మద్దతు అవసరమని సూచించారు. జూబ్లీహిల్స్ ప్రాంతానికి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు ఐక్యంగా నిలబడి అధికార బృందానికి విశ్వాసాన్ని అందించాలని నాయకత్వం కోరింది. ఆనంద్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఎర్రగడ్డ డివిజన్ నార్త్ ఇండియన్స్ వెల్ఫేర్ సొసైటీ సమావేశంలో ఈ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరి నవీన్ యాదవ్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, కాలనీల విస్తరణ, నీటి సమస్యల పరిష్కారం, రోడ్ల నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని నాయకులు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌ను మోడల్ నియోజకవర్గంగా మార్చే దిశగా అడుగులు వేస్తాం. అధికారంలో కొనసాగితే ప్రతి వర్ణం, ప్రతి వర్గం ప్రజలకు న్యాయం జరుగుతుంది" అని సభలో నాయకులు అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం



-హరీశ్‌రావు మాటల్లో ఆగ్రహం...

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్‌రెడ్డికి గట్టి దెబ్బ తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఏడున్నర వందల రోజులు దాటినా ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదని ఆయన మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ఇప్పుడు ప్రజాభిప్రాయం ఎలా ఉంటుందో చూపించేది ఈ ఉప ఎన్నికేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌కు మాత్రమే కాకుండా యావత్ తెలంగాణ దృష్టి ఈ ఉప ఎన్నికపై ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పూరన్ కుమార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



న్యూఢిల్లీ : చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు ఉపముఖ్యమంత్రి. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. పూరన్ కుమార్ అత్యంత ప్రతిభావంతుడని.. ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పట్టభద్రుడని.. ఐఐఎం అహ్మదాబాదులో చదివిన గొప్ప మేధావి అని కొనియాడారు డిప్యూటీ సీఎం. ఉన్నతాధికారుల కుల వివక్ష, వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం.. చాలా తీవ్రమైన అంశమన్నారు.

## కేంద్రం నుంచి భారీ నిధుల ఆమోదం

- ముఖ్య ప్రాజెక్టులకు భారీ కేటాయింపులు...
- రవాణా రంగానికి కొత్త శకం ప్రారంభం...



తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు కేటాయించింది. హ్యామ్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. మొత్తం ఇరవై ఐదు వేల ఆరు వందల అరవై ఒక కోట్లు వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. కేంద్రం నలభై శాతం, నిర్మాణ సంస్థలు అరవై శాతం వ్యయం భరించనున్నాయి. దేశ వ్యాప్తంగా వంద ఇరవై నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు అనుమతులు లభించగా, అందులో తెలంగాణకు ఐదు ప్రధాన మార్గాలు లభించడం రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. అర్మూర్ నుంచి జగిత్యాల, జగిత్యాల నుంచి మంచిర్యాల్ వరకు నాలుగు లేన్లుగా విస్తరణ చేపట్టనున్నారు. జగిత్యాల నుంచి కరీంనగర్ మార్గం కూడా ఈ జాబితాలోనే ఉంది. అదనంగా మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ దిశగా సాగుతున్న రహదారికి కూడా నిధులు కేటాయించారు.

## దుర్గాపూర్‌లో మెడికల్ విద్యార్థినిపై దారుణం

- ఐదుగురు నిందితులు అదుపులో...



పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో మెడికల్ విద్యార్థినిపై జరిగిన ఘోర ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సెకండియర్ చదువుతున్న 23 ఏళ్ల యువతిపై శుక్రవారం రాత్రి కొందరు యువకులు గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. బాధితురాలు తన స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లిన సమయంలో నిందితులు వెంబడించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఈ అమానుష చర్యకు ఒడిగట్టారు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ఆమెను అక్కడే వదిలేసి నిందితులు పరారయ్యారు. స్థానికులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించగా ఆమె ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతోంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి శనివారం నుంచి దర్యాప్తు ప్రారంభించారు.

## సాయిబాబా నగర్ డ్రైనేజ్ సమస్య దారుణంగా మారిన పరిస్థితి



**–హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఎందుకు పట్టించుకోవడం లేదు..?**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 13 మన వార్త :అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీ మూడు దశాబ్దాలుగా ఉన్న డ్రైనేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చిన్నపాటి లైన్ వ్యవస్థ కొనసాగుతుండడంతో, కాలనీలో కొత్తగా ఏర్పడిన అపార్ట్మెంట్లు, ఇళ్లు, వాణిజ్య సముదాయాల వల్ల డ్రైనేజ్ లైన్ పూర్తిగా దెబ్బతింది.ఇప్పుడీ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారి, మురుగు నీరు రోడ్లపై పొంగిపొర్లుతూ, ప్రజల రోజువారీ జీవన విధానాన్ని దయనీయంగా మార్చేసింది. వర్షాకాలం వస్తే రోడ్లు మురుగు సరస్సులుగా మారిపోతున్నాయి. వాహనదారులు, విద్యార్థులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ఎటువంటి శాశ్వత పరిష్కారం రాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది వచ్చి తాత్కాలికంగా శుభ్రం చేసి వెళ్ళిపోతున్నారు. రెండు రోజులు గడవకముందే అదే పరిస్థితి తిరిగి వస్తోంది.సాయిబాబా నగర్ కమాన్ నుండి మంగాపురం,యాదమ్మ నగర్ రైల్వే గేట్ వరకు రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహించడం వల్ల లయోలా కాలేజ్ వెళ్లే విద్యార్థులు మురుగు నీటిలోనే నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థుల పైన మురుగు నీరు మీద పడడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వాహనదారులు స్పీడ్ గా వెళ్లడంతో టు వీలర్ జారిపడి ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రజలు జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికారులు, స్థానిక 133 డివిజన్ కార్పొరేటర్, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంటనే స్పందించి కొత్త సీవరేజ్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఇక మేము ఫిర్యాదులు చేస్తూ వేచి ఉండలేము. వర్షం వస్తే మేము మురుగు నీటిలో మునుగుతున్నాం అని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కొండగట్టు హుండీ లెక్కింపు నిర్వహణ...



**కొండగట్టు, అక్టోబర్ 13(మన వార్త ప్రతినిధి)**

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడింది. ఆలయ ఈఓ పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది, భక్తులు సమక్షంలో హుండీలు తెరిచి లెక్కింపు చేపట్టారు. భక్తులు సమర్పించిన నాణేలు, నోట్లను వేరు చేసి లెక్కించడం జరిగింది. హుండీ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుండగా, ఆలయ భద్రతా సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రెండు నెలల హుండీ లెక్కింపు ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల తొంబై ఒకటి.లెక్కింపు పూర్తయ్యిన తరువాత సేకరించిన మొత్తాన్ని దేవస్థానం బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరుకున్న అపోలో ట్యూబ్స్ పరిశ్రమ కార్మికుల సమ్మె...



**–అపోలో ట్యూబ్స్ కార్మికుల అక్రమ బదిలీలను నిలిపివేయాలంటూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కార్మికులు...**

**చేగుంట అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి)**

చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని అపోలో క్యూబ్స్ లిమిటెడ్ పరిశ్రమల గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న స్థానిక పర్మినెంట్ కార్మికులను ఛత్తీస్గఢ్ ఢిల్లీ ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయడంతో అట్టి బదిలీలను వెంటనే నిలిపివేయాలంటూ కార్మికులు సమ్మెబాట పట్టారు కార్మికుల సమ్మె నేడు ఏడవ రోజుకు చేరుకుంది అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని, పరిశ్రమ యాజమాన్యం కార్మికులను అణగదొక్కడానికే బదలీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అక్రమంగా బదిలీలు చేసిన కార్మికుల బదిలీలను నిలిపివేయాలని అపోలో చూప్స్ లిమిటెడ్ పరిశ్రమ కార్మికులు డిమాండ్ చేశారు, ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న పరిశ్రమ యాజమాన్యం కార్మికులతో చర్చలు జరపకపోవడంతో నేడు భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కక్ష పూర్వకంగా బదిలీ చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి చేగుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నామని పరిశ్రమను ఢిల్లీ యాజమాన్యం తీసుకొని ఉత్పత్తి కొనసాగిస్తుందని 130 మంది కార్మికులు పనిచేస్తుండగా వివిధ కారణాలవల్ల యాజమాన్యం నెలనెలా కొంతమంది కార్మికులను తొలగిస్తూ నేడు 69 మంది కార్మికులం పనిచేస్తున్నామని 130 మంది కార్మికులు చేసిన ఉత్పత్తిని 69 మందితోనే చేయిస్తున్నారని అయినప్పటికీ ఎన్ని ప్రమాదాలు జరిగిన ఇబ్బందులు జరిగిన బతుకుదెరువు కోసం భరిస్తున్నామని వేతనాలు మాత్రం 25 వేల లోపలే ఉందని ఎప్పుడు అవకాశం దొరికితే మా కార్మికులను ఉద్యోగం నుండి తొలగించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు గత నెలలో ముగ్గురు కార్మికులను ఢిల్లీ చత్తీస్గఢ్ రాష్ట్రాలకు బదిలీలు చేశారని స్థానికంగా ఉండే కార్మికులను చాలీచాలని జీతాలతో వివిధ రాష్ట్రాల్లో పనిచేయడం సాధ్యం కాదని ప్రశ్నిస్తే మిగతా వారిని కూడా తొలగించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు స్థానిక యువతను ఉద్యోగాలను తొలగించి వలస కార్మికులతో ఉత్పత్తి కొనసాగించాలని యాజమాన్యం ప్రయత్నిస్తుందని కార్మిక శాఖ సంగారెడ్డి కార్యాలయంలో పలు దఫాలుగా చర్చలు జరిపిన యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తుందన్నారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి స్థానిక కార్మికులను అక్రమంగా బదిలీలు చేయడం నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారి కోరారు, కార్మికులకు అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి మా కుటుంబాలను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు,ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు వల్ల నర్సింలు యూనియన్ జనరల్ సెక్రెటరీ కుల్లా నర్సింలు, కార్యదర్శి కుంట రాజ్ కుమార్, చవాన్ సురేష్, కుమార్, నవీన్ యాదవ్, శ్రీనివాస్, పెద్దకృష్ణ, సునీల్ పాస్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ప్రణవ్ ఆర్థిక సహాయం..



**జమ్మికుంట/హుజూరాబాద్, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణంలోని ఒక పేద ముస్లిం కుటుంబానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. 19వ వార్డుకు చెందిన అమీరున్ మనవరాలు వివాహానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు తిరుపతి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మనవరాలు వివాహానికి సాయపడడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సొల్లు బాబు,19 వార్డు అధ్యక్షురాలు సొల్లు సునీత,గోస్కుల రాజ్ కుమార్,గాలిబ్ నరేష్,ఎండి ఇమ్రాన్ లతో పాటు అమీరున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్‌ను ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఘనంగా సత్కరించారు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం: భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, మిత్రబృందం కలిసి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా అందించి, స్వీట్లు సమర్పించారు.సత్కార సమయంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ, “స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా, హైటెక్ యుగంలో ఉన్నప్పటికీ, దళితులు, బడుగు మరియు బలహీన వర్గాలపై అన్యాయం ఇంకా కొనసాగుతోంది. భూమి తగాదాలు, ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ కేసులు, వడ్డీ వ్యాపారస్తుల దోపిడీ వంటి సమస్యలలో వీరి న్యాయ హక్కులను సత్వరమే సమర్థవంతంగా రక్షించాలి” అని అన్నారు.ఆదరంతో సమర్పించిన వినతి పత్రంపై టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ సానుకూల ప్రతిస్పందన తెలిపారు. దీనిపై ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సంతోషం వ్యక్తం చేశారు.సత్కార కార్యక్రమంలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని యువతలో మరింత వృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను పేర్కొన్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## సిజెఐపై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి




**హనుమకొండ అక్టోబర్ 13(మనవార్త ప్రతినిధి):**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని.దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ. అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దామర చెరువులో ఉచిత వైద్య శిబిరం...



**–వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్...**

**రామాయంపేట అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మండలం దామర చెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, డాక్టర్ మోహన్ నాయక్ స్వయంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు, పలు ఆరోగ్య సమస్యలపై వారికి అవగాహన కల్పించారు, దగ్గు దమ్ము వంటి వాటిపై వారికి అవగాహన కల్పిస్తూ ధూమపానం, మద్యపానం, నిషేధించాలని వారికి సూచించారు, ఈ శిబిరంలో సుమారు 600 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు మారుమూల గ్రామాలను నిర్వహిస్తే పేదవారికి ఎంతో ఉపయోగపడతాయని స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించి తన సొంత డబ్బులతో ఉచితంగా మందులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**చిన్నశంకరంపేట అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి)**

ఇంట్లో నుండి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో వెళ్లిన వ్యక్తి సోమవారం ఉదయం ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం రెడ్డి ప్రసాద్( 25) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుండేవాడని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంట్లో నుండి తన బైకుపై వెళ్లి రాతి 9 వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు వెతికారు. సోమవారం గ్రామంలోని చెత్త బండి చెత్తను పారబోయడానికి రిక్కల గుట్ట వద్దకు వెళ్లగా, అక్కడ బైకు కనబడింది. ఇట్టి విషయం గ్రామస్తులకు చెత్త బండి డ్రైవర్ సమాచారం అందించడంతో కుటుంబీకులు రెక్కల గుట్ట ప్రాంతంలో వెతుకుతుండగా, పొదల్లో ఓ చెట్టుకు ఉరివేసుకొని విగతాజీవిగా కనిపించాడని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కౌకూర్ భరత్ నగర్ రోడ్డుపై డ్రైనేజ్ సమస్యలు ప్రజలకు కష్టాలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 13 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలోని కౌకూర్ భరత్ నగర్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో రోడ్లపైకి మురుగునీరు పొంగిపొర్లుతూ ప్రజలకు, వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తోంది.కౌకూర్ నుండి రాజీవ్ గృహకల్ప వైపు వెళ్లే ప్రధాన రోడ్డంతా డ్రైనేజ్ నీటితో నిండిపోయి గుంతలుగా మారిపోయింది. ప్రధాన రహదారి కావడంతో వాహనాలు ఈ దారిన ప్రయాణిస్తుండగా, పాడైన రహదారి కారణంగా ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఒక్కసారి వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు కానీ సమస్య అలాగే ఉంది అని స్థానికులు చెబుతున్నారు. జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి,ఈ సమస్య పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.మా కాలనీని మురుగు నీరు ముంచెత్తుతోంది, వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణం అవుతుంది. అధికారులు వెంటనే స్పందించి కొత్త డ్రైనేజ్ లైన్ వేయాలని, పాడైన రహదారిని పునరుద్ధరించాలని కోరుతున్నాం అని భరత్ నగర్, ఆర్ జి కి వాసులు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే సమస్యపై చర్యలు తీసుకుని కాలనీ ప్రజలను ఈ దుర్వాసన, మురుగు నీటి ఇబ్బందుల నుండి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

## దేశవ్యాప్తంగా డీసీసీ ఎంపికలో నూతన ఒరవడికి ఏఐసీసీ శ్రీకారం




**–ప్రతిపక్షాల దుష్ప్రచారాలని కాంగ్రెస్ నేతలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి...**

**హనుమకొండ అక్టోబర్ 13(మనవార్త ప్రతినిధి):**ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని వరంగల్,హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ప్రకటించారు.సోమవారం హనుమకొండ జిల్లా మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్,మసూద్,రేణుక కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ కూడా పాల్గొన్నారు.ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు,ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు మరియు కార్యకర్తల సూచనలు,అభిప్రాయాలు కీలకం అని అన్నారు.నూతన జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం విషయంలో రానున్న ఎన్నికలు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ గుజరాత్ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అదే తరహాలో దేశ వ్యాప్తంగా డీసీసీ ఎంపిక ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరి స్వేచ్ఛాయుత వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకంలో తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని అన్నారు.అనంతరం హనుమకొండ జిల్లా మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు.రానున్న గ్రామ,మండల,జిల్లా స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్షేత్ర స్థాయిలో కృషి అవసరమని డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాకి కార్డు పేరుతో ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతి కాంగ్రెస్ నాయకుడు దోఖా కార్డు పేరుతో సరైన సమాధానం ఇవ్వాలని 10 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 22 నెలల్లో ఏమి చేయనట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్,ఈవి శ్రీనివాస్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,జక్కుల రవీందర్ యాదవ్,విజయ శ్రీ ,పోతుల శ్రీమాన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,జిల్లా విభాగాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం చర్ల రోడ్ గుంటలతో నరకయాత్ర: టిడిపి నాయకుల వినతి



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 13 ( మన వార్త ప్రతినిధి )**

భద్రాచలం చర్ల రహదారి గుంటలతో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక లోడుతో ఇసుక లారీలు నిరంతరం ప్రయాణించడం వల్ల రహదారి పాడై ప్రయాణికులకు నరకయాత్రగా మారిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ నకు టిడిపి నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటు అడక్ సభ్యులు కొడాలి శ్రీనివాసన్, కుంచాల రాజారాం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు తదితరులు మాట్లాడుతూ, భద్రాచలం%–%దుమ్ముగూడెం%–%చర్ల మార్గంలో అధిక లోడుతో తిరిగే లారీలు రహదారిని ధ్వంసం చేస్తున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేషెంట్లు భద్రాచలానికి రావాలంటే కూడా పెద్ద కష్టాలు ఎదురవుతున్నాయని, అంబులెన్స్ వాహనాలకు లారీలు దారి ఇవ్వకపోవడం వల్ల ప్రాణాంతక అడ్డంకులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రహదారులను మరమ్మత్తు చేయాలని, అధిక లోడుతో ప్రయాణించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్ల వెంకటరావు కూడా ఈ సమస్యపై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా సూచించినట్లు నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్యుతరావు, చినిగిరి చిట్టిబాబు, కొడాలి చంటి, గున్నం రమేష్, కానమిల్లి రాఘవ, కొండవీటి చిరంజీవి, న్యాయవాది ఉజ్జగిరి రవితేజ, వలవల సురేశ్‌బాబు, కొత్తపల్లి రాంబాబు, కారం రమేష్, సోయం కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షుల ఎన్నికకు అభిప్రాయా సేకరణ



**చేవెళ్ల: అక్టోబర్ 13. మన వార్త ప్రతినిధి**

రంగా రెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా అభిప్రాయ సేకరణలో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి హాజరైన ఏఐసిసి సభ్యుడు ఎంపీ రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పీసీసీ ఉపాధ్యక్షులు వినయ్ రెడ్డి విజయ రెడ్డి రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్లాకొత్వాల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు/ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను ప్రతి నియోజకవర్గంలో బ్లాక్ల వారీగా రెండు సమావేశాలు నిర్వహించనున్నట్టు వారు తెలిపారు అందులో భాగంగా ఈ రోజు చేవెళ్ళ ఏ బ్లాక్ సమావేశం నిర్వహించామన్నారు ... ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కాంగ్రెస్ పార్టీ విభాగాల నాయకులు మరియు రాజకీయాలకతీతంగా ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థల నాయకులను వివరాలను అడిగి చాలా పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.

## ఓటు చోరిపై ప్రజలకు అవగాహన..



**జమ్మికుంట, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండల కేంద్రంలో సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో పార్టి నాయకులు ఓటు చోరీ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు అని ప్రజల ఓటుతోనే ప్రభుత్వం ఏర్పడుతుంది కానీ దేశంలో ఎన్నికల సమయంలో ఓట్లు చోరీ చేయడం, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారని చెప్పారు. ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రజలను దయనీయమైన స్థితిలోకి నెడుతుందన్నారు ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు, కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రజల ఓటు విలువను కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు.మా లక్ష్యం ప్రతి ఓటరికి తన ఓటు విలువను గుర్తు చేయడం, దాన్ని కాపాడుకోవడ బాధ్యత అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మరి వీరారెడ్డి, మూడెడ్ల రమేష్, భోగం సాయిరాం, మేకల సురేష్, గుడిశాల పరమేశ్వర్, పెద్ది శివకుమార్, మారేపల్లి ప్రశాంత్, గొడుగు మానస, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, గంగారం మహేష్, భోగం చిరంజీవి, భోగం పృధ్వి, జక్కు కుమార్, దంసాని తిరుపతి, రాజేందర్, బొమ్మిడి సతీష్, సప్పి రవి, మొగిలిపాక శ్రీనివాస్, బుర్ర విజయ్, కుమార్, పైడిపల్లి దేవేందర్, జంగం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ మాసోత్సవం సందర్భంగా చిన్ననల్లబెల్లి పంచాయతీలో గర్భిణీలకు సీమంతం చిన్నారులకు అక్షరాభ్యాసం

**–దుమ్ముగూడెం మండలం పౌష్టికాహార లోపం లేని మండలంగా తయారు చేద్దాం జ్యోతి సి. డి. పి. ఓ...**

**–చిరుదన్యాలు, సాంప్రదాయ ఆహార ప్రయోజనాలు ఎఫర్ట్ సంస్థ...**



**దుమ్ముగూడెం, అక్టోబర్ 13,( మన వార్త ప్రతినిధి).**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ్ మాసోత్సవంలో భాగంగా చిన్న నల్లబెల్లి పంచాయతీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో సీమంతం నిర్వహించగా, పాఠశాల వయస్సు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను అందజేసి, గర్భధారణ దశలో అవసరమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యత, ప్రసవానికి ముందు జాగ్రత్తలు వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. దుమ్ముగూడెం మహిళా శిశు సంక్షేమ శాఖ సీ.డి.పీ.ఓ జ్యోతి మాట్లాడుతూ ూ "మండలంలో ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టికాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉండేలా అంగనవాడీ, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. దుమ్ముగూడెం మండలం సురక్షిత ప్రసవాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాము" అని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య మాట్లాడుతూ ూ "పోషకాహారం తల్లి%–%శిశు ఆరోగ్యానికి పునాది. గర్భిణీలు పచ్చి కూరగాయలు, పాలు, పప్పులు, రాగి, జొన్న వంటి సంపూర్ణ ఆహారం తీసుకోవాలి. అలాగే సమయానికి టీకాలు తీసుకోవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అత్యవసరం" అని పిలుపునిచ్చారు.ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి మౌనిక మాట్లాడుతూ ూ "మా సంస్థ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టిక లోపం లేకుండా ఉండేందుకు చిరుధాన్యాలతో లడ్డులు తయారు చేసి పంపిణీ చేసింది. ఈ లడ్డులు పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ధాన్యాలతో తయారు చేయబడ్డాయి" అని వివరించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. జ్యోతి, సూపెర్వైజర్ సౌమ్య, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది మౌనిక, లీల ఉదయశ్రీ, లావణ్య, అంగనవాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. గర్భిణీలకు శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారులు విద్యాభ్యాసంలో విజయవంతం కావాలని అందరూ ఆకాంక్షించారు.

## ఐటిడిఏ గిరిజన దర్బార్‌లో సంక్షేమ అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు – ప్రాజెక్ట్ అధికారి, బి. రాహుల్



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 13. ( మన వార్త ప్రతినిధి ).**

సోమవారం ఐ.టి.డి.ఏ. సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్లో, గిరిజన సంక్షేమ పథకాలపై దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారం కోసం విభాగాధికారులు కృషి చేయాలని ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులకు సూచించారు. వివిధ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పోడు భూముల పట్టాల ఆన్లైన్, పేర్లు మార్పులు, భూ సమస్యలు, చేపల సమాఖ్య ఏర్పాటు, స్వయం ఉపాధి శిక్షణలు, వ్యవసాయానికి కరెంట్, బోరు, మోటార్లు, విద్యుత్ సౌకర్యం, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఆర్థిక సహాయం, పై చదువులకు విద్యా సహాయక పథకాలు మొదలైన అంశాలపై అర్జీలు సమర్పించారు. ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, తన పరిధిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే చూడాలని, మిగతా వాటిని సంబంధిత శాఖలకు పంపి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. అన్ని అర్జీలను ఆన్లైన్లో నమోదు చేసి విడతల వారీగా పథకాలు అందేలా చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీ.డీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం



**–హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం...**

**హనుమకొండ అక్టోబర్ 13(మనవార్త ప్రతినిధి):**కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (వుమెన్)2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు.అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు.జట్టు చూపిన సమన్వయం,క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది.విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత, సిబ్బంది అభినందించారు.మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం.ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రీ సర్వే చేసి పంచనమా చేయాలి



**దేవరకద్ర,అక్టోబర్13(మన వార్త ప్రతినిధి)**

సర్వే నిర్వహించి,పంచనామ చేయలేదని ప్రజావాణిలో డిప్యూటీ కలెక్టర్ కు ఫిర్యాదు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కోన్నూరు గ్రామ శివారులో 402 సర్వే నెంబర్లు 7 ఎకరాల రెండు గుంటలకు 7 వ తేదీ జిల్లా డిప్యూటీ సర్వేయర్ మోకపై వచ్చి సర్వే చేశారు.కానీ పంచానామా నిర్వహించలేదని వనపర్తి డిప్యూటీ రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు ప్రజావాణిలో భూ బాధితులు వెంకటేష్ , మన్యం,కృష్ణ ఫిర్యాదు చేశారు. వెంటనే జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ బాలకృష్ణకు పిలిచి రీ సర్వే చేసి పంచనమా చేయాలని ఆదేశించారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ అక్టోబర్ 13(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 80 అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులను వాటి పరిష్కారానికి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,డిఆర్డివో మేన శ్రీను,ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**–ప్రజావాణికి 81 దరఖాస్తులు..–జిల్లా కలెక్టర్ ఎం.హరిత...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (మన వార్త ప్రతినిధి)** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.హరిత దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 48, పంచాయితీ రాజ్ శాఖకు 11, ఎస్పీ కార్యాలయానికి 5, ఉపాధి కల్పనాశాఖకు 4, సిరిసిల్ల మున్సిపాలిటీ, విద్యా శాఖకు 3 చొప్పున, పౌరసరఫరాలు, మత్స్య, వైద్యారోగ్య, రవాణా, సంక్షేమ, వేములవాడ మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పాటవ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు




**చేవెళ్ల : అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి.**
ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీలలో పాల్గొన్న శ్రీ సాయి చైతన్య స్కూల్ విద్యార్థులు ఇందులో మొదటి బహుమతి సల్మా 9వ తరగతి రెండవ బహుమతి N.ప్రణయ్ రాజ్ 8వ తరగతి మూడవ బహుమతి G.ప్రియభ 9వ తరగతి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి మరియు ప్రశంస పత్రాలను ఈనాడు యాజమాన్యం తరపున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ B.నరసింహారెడ్డి మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో భారీగా పాల్గొన్న నియోజకవర్గం ప్రజలు




**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...**
**కుత్బుల్లాపూర్ అక్టోబర్13(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఓటు చోరి పై అవగాహన కల్పించారు.అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ తో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాసామ్యాన్ని ఖుని చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మన ఏఐసీసీ ప్రియతమా నేత రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నారు కాబట్టి వారికి అండగా మనం అందరం ఉండాలని కోరారు.ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి ఆ శక్తిని అంతం చెయ్యడం ఎవ్వరి తరం కాదని తెలిపారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రియతమానేత రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా ఉండేదుకు దేశం నలుమూలల ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నిఅన్నారు.ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, సెక్రటరీ విశ్వనాథన్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఈరోజు ఓటు చోరి సంతక ప్రచార సమావేశం నిర్వహించి ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే అని నియోజకవర్గం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు, సంక్షేమా సంఘాల నాయకులు, యువజన నాయకులతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## కుత్బుల్లాపూర్ పైప్లైన్ రోడ్డుపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం ఎప్పుడు..?

**-పులి బలరాం & ఆకుల సతీష్...**
**కుత్బుల్లాపూర్ అక్టోబర్13(మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి




షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజూ వందలాది వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదు. 2022లో ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు కింద రూ. 56 కోట్ల నిధులు ఈ ప్రాంతానికి మంజూరయ్యాయని సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొనబడింది. అయితే ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో పులి బలరాం మరియు ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానిక ప్రజలు కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారు. మూడు సార్లు హ్యాట్రిక్‌గా గెలిచిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద 2022లో ఎస్ఆర్డీపీ కింద రూ. 56 కోట్ల నిధులు మంజూరయినట్లు చెప్పుకొని ప్రజలతో ప్రచారం చేసినా, ఈరోజు వరకు ఒక్క పనీ ప్రారంభం కాలేదు. ప్రజలను మోసం చేసిన ఈ ఎమ్మెల్యేకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తన సొంత గ్రామంలోని రోడ్డు విస్తరణ పనుల వల్ల భూములు కోల్పోయిన ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేని చేతగాని ఎమ్మెల్యే ఇప్పుడు బ్రిడ్జ్ పనులు చేయకుండానే సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే ఎస్ఆర్డీపీ మరియు జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ప్రాజెక్టు నిధులు వృథా కాకుండా సంబంధిత అధికారులపై పర్యవేక్షణ బలోపేతం చేయాలి అన్ని అన్నారు .అదేవిధంగా జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ కాలనీలో పార్క్ స్థలాన్ని ఎమ్మెల్యే బంధువులు ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి, కాంపౌండ్ వాల్ నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటివరకు పార్క్ శుభ్రత, పచ్చదనం, బెంచీలు, పిల్లల ఆట స్థల అభివృద్ధి వంటి పనులు చేపట్టకపోవడంపై పులి బలరాం మరియు ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్‌ను నిలదీశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజుల్లో పార్క్‌ను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, జగదీష్ గుప్తా, దయాకర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదిరిచూపు




**-అనారోగ్యంతో బాధపడుతున్న నా భర్తను కాపాడాలి...**
**-దాతల సహాయం కోసం కొయ్యల సమ్మయ్య భార్య పార్వతి...**
**కన్నాయిగూడెం అక్టోబర్ 13 మనవార్త**
ములుగు జిల్లా మండలం కన్నాయిగూడెం గ్రామనికి చెందిన కొయ్యల సమ్మయ్య ఇటీవల గత వారం రోజుల నుండి జ్వరం రావడంతో స్థానిక ప్రభుత్వం హాస్పిటల్ లో చూపించుకోగ సీరియస్ గా ఉందని బుధవారం ఉదయం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి పంపించగ అక్కడ నుండి వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కు పంపించారు. కాగ గురువారం ఉదయం పరీక్షలు చెయగా లివర్ ఇన్ఫెక్షన్,మూత్రం ఇన్ఫెక్షన్, కిగ్నీ డామేజ్,అయ్యాయని వరంగల్ ఎంజిఎం వైద్యులు తెలిపారు. ఎమర్జెన్సీ వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ కు తీసుకు వెళ్లాలని వైద్యులు తెలుపగా ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఉన్నారు.కనీసం చేతి ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో ప్రస్తుతమున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యల సమ్మయ్య భార్య పార్వతి, నిరుపేద కుటుంబం కాగ దాతల సహాయం కోరుతూ ఆవేదన వ్యక్తం చేస్తు మా యందు దయ తలసి ఆర్థిక సహాయం చేయగలరని కాంటాక్ట్ ఫోన్ నెంబర్ కొయ్యల సమ్మయ్య తమ్ముడు 8332837148 ఫోన్ పే, గూగుల్ పే, కొయ్యల మహేష్ కు దాతలు సహాయం చేయాలనీ కోరారు.

## ఆశ్రమ పాఠశాల సిబ్బంది సేవా రికార్డుల నిర్వహణలో జాగ్రత్త అవసరమని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సూచన



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 13, (మన వార్త ప్రతినిధి ).**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేసే సిబ్బంది యొక్క పూర్తిస్థాయి రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు భద్రపరిచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. సోమవారం ఆయన ఐటీడీఏ కార్యాలయంలో ట్రైబల్ వెల్ఫేర్ విభాగాన్ని సందర్శించారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ సెక్షన్‌లో ఉన్న రికార్డులు, సేవా పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి నిర్వహణ తీరును డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ హెడ్‌మాస్టర్లు, వార్డెన్లు తమ యంత్రాంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవా పుస్తకాలను( సర్వీస్ రిజిస్టర్ ) పూర్తిగా పరిశీలించాలని తెలిపారు. సేవా పుస్తకాల నిర్వహణలో ఎవరైనా క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించినట్లు తేలితే, కఠిన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సేవా రికార్డుల విషయంలో సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన హితవు పలికారు.

## డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



**-బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్...**
**హనుమకొండ అక్టోబర్ 13(మనవార్త ప్రతినిధి):** టీపీసీసీ త్వరలో చేపట్టబోయే డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేసే దశలో భాగంగా సంస్థాగతంగా నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ పదవులను కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో నియమించబోయే డీసీసీ అధ్యక్ష పదవులలో బీసీల జనాభా దామాషా ప్రకారం 17 జిల్లాల డీసీసీ అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా,వరంగల్ ఉమ్మడి 6 జిల్లాల్లో 3 డీసీసీ అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించి, బీసీలకు సముచిత స్థానం కల్పించి, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ టీపీసీసీని కోరారు.

## గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్




**గజ్వేల్ అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ కళాశాల,టెన్త్ క్లాస్ విద్యార్థినులకు ఆదివారం నాడు గజ్వేల్ డివిజన్ సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సామల సత్యనారాయణ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ను లయన్ డాక్టర్. మామిడాల శ్రీనివాస్ సైకాలజిస్ట్ ప్రారంభించారు. వారు విద్యార్థులకు విద్య పరంగా,మానసిక పరంగా,సామాజికపరంగా,నైతిక పరంగా,ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ హబ్ లో గల కళాశాల విద్యార్థినులు,పదవ తరగతి విద్యార్థినులు,వసతి గృహ సంక్షేమ అధికారులు జ్యోతి,గీతాంజలి,స్వప్న,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**-భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ఈవో తో కలసి పరిశీలించిన ప్రభుత్వ విప్....**
**వేములవాడ అక్టోబర్ 13 ( మన వార్త ప్రతినిధి )** రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగాకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్యా 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నయని తెలిపారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రాజన్న ఆలయం బంద్ అనేది ఆ వాస్తవమని ప్రతినిత్యం రాజన్నాలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు. రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం అన్నారు. వారి వెంట ఈవో రమాదేవి ఈఈ రాజేష్ డిఈ రఘునందన్ ఏ ఈ ఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులు ఉన్నారు..

## భద్రాచలంలో ప్రభుత్వ ఐటిఐ వాక్-ఇన్ అడ్మిషన్స్ ప్రిన్సిపల్ ధర్మాచారి



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 13, ( మన వార్త ప్రతినిధి).**
ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. & ఏ.టీ.సీ. భద్రాచలం, కృష్ణసాగర్‌లో 2025 సెప్టెంబర్ సెషన్‌కు సంబంధించిన వాక్-ఇన్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆర్ఐటిఐ కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి తెలిపారు. ఎన్.సి.వి.టి. ప్యాటర్న్ క్రింద వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్‌లో మిగిలిన సీట్ల కోసం మొదటి నుండి నాల్గవ దఫా వరకు అడ్మిషన్లు నిర్వహించబోతున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 13 నుండి 17వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని తెలిపారు. https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ధృవపత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ప్రతిరోజు హాజరయ్యే అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా మాత్రమే సీట్లు కేటాయించబడతాయని ఆయన తెలిపారు. అడ్మిషన్ వివరాలు. తేదీలు: 13-10-2025 నుండి 17-10-2025 వరకు సమయం: ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు. స్థలం: ప్రభుత్వ ఆర్. టి. ఐ. & ఏ.టి.సి. భద్రాచలం, కృష్ణసాగర్ అవసరమైన పత్రాలు, రిజిస్ట్రేషన్ ఫాం పదవ తరగతి లాంగ్ మెమో, కుల ధృవపత్రం, 1 నుండి 10వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్, ఇతర సంబంధిత పత్రాలు. ఇంతకు ముందు దరఖాస్తు చేసిన వారు కొత్తగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఇంకా నమోదు చేయని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ధర్మాచారి సూచించారు.

## రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి




**-శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది...**
**-వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...**

**ములుగు అక్టోబర్ 13 మనవార్త** అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. 2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్....**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 13 ( మన వార్త ప్రతినిధి )**




జిల్లాలో హెూమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన సుధాకర్ కుటుంబ సభ్యులకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెూమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.15,000/- ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ ఈసందర్భంగా"పోలీసు శాఖ ఎల్లప్పుడూ తమ సిబ్బంది మరియు వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్ రూ. 2.50 కోట్ల విలువైన 499 కిలోల గంజాయి స్వాధీనం

**-సుజాతనగర్ ఎస్సై పోలీస్ సిబ్బందిని టాస్క్ ఫోర్స్ పోలీసులను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల విజయవంతమైన దాడిలో సుమారు రూ. 2.50 కోట్ల విలువైన 499 కిలోల గంజాయి స్వాధీనం పొందగా, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. భద్రాచలం నుంచి కొత్తగూడెం, ఖమ్మం మార్గంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ వైపు భారీగా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎస్ పోలీసులు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బందితో కలిసి వేపలగడ్డ గ్రామ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీ సమయంలో %ఖాా% 38 46754 నంబరు గల అశోక్ లేలాండ్ కంటైనర్ లారీని ఆపి పరిశీలించినపుడు 499 కిలోల ప్రభుత్వ నిషేధిత గంజాయి గుర్తించబడింది. అరెస్ట్ అయినవారు: జగద్ది దయారాం పాటిల్, మహారాష్ట్ర (27) మరియు సంజు కుమార్ సండిన్, కర్ణాటక బీదర్ జిల్లా (49). పోలీసులు వివరాల ప్రకారం, వీరు ఒడిశా రాష్ట్రంలోని పూరీ సమీప అటవీ ప్రాంతంలో వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, మహారాష్ట్ర మరియు రాజస్థాన్ రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు. సంజు కుమార్ తన లారీ ద్వారా గంజాయి రవాణాకు రూ. 4.5 లక్షల ఒప్పందం చేసుకుని రూ. 1.5 లక్షలు అడ్వాన్స్‌గా పొందాడు. జగద్ది పాటిల్ రవాణా సహకారానికి రూ. 50,000కు ఒప్పందం చేసుకున్నాడు. వీరు గతంలో కూడా ఇలాంటి గంజాయి రవాణా కేసులలో పాలుపంచుకున్నట్టు విచారణలో వెల్లడైంది. పోలీసులు కంటైనర్ లారీ, రెండు మొబైల్ ఫోన్లు మరియు 499 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన సీసీఎస్ బృందం, సుజాతనగర్ ఎస్సై రమాదేవి మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ, "గంజాయి రవాణా, వ్యాపారంపై కఠిన చర్యలు కొనసాగిస్తాం" అని తెలిపారు.

## చెరువులోకి దూసుకెళ్లిన ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు




**మునగాల అక్టోబర్ 14(మన వార్త ప్రతినిధి)**
మునగాల మండలం నేలమర్రి గ్రామంలో సోమవారం ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు ప్రమాదవశాత్తు చెరువులోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో 15 మంది విద్యార్థులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. చెరువు కట్టపై ఉన్న చెట్టు అడ్డుపడడంతో పెను ప్రమాదం తప్పింది. అక్కడే ఉన్న స్థానికులు విద్యార్థులను సురక్షితంగా బయటకు తీశారు. ఈ బస్సు చివ్వెంల మండలం వల్లభాపురం గ్రామంలోని సెయింట్ పోల్స్ పాఠశాలకు చెందిన బస్సుగా స్థానికులు గుర్తించారు. వెంటనే నేలమర్రి చెరువు కట్టను వెడల్పు చేసి, డబుల్ రోడ్డు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామానికి చెందిన పలువురు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు.

## గణితం లెక్చరర్ కోసం విద్యార్థినుల ధర్నా రాస్తారోకో..



**చేగుంట అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి)**
ఆరు నెలలుగా గణితం లెక్చరర్ రావడం లేదని చేగుంట గిరిజన స్పోర్ట్స్ గురుకుల విద్యార్థినులు సోమవారం ఉదయం గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ జూనియర్ కళాశాల రెండో సంవత్సరం చదువుతున్న తమకు ఆరు నెలలుగా గణితం బోధించడం లేదన్నారు. భవిష్యత్తు పై భయం తో రాస్తారోకో చేస్తున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు గణితం బోధించేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థినిలకు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## స్నానానికి చెరువులో దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి



**గజ్వేల్ అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ . గ్రామానికి చెందిన సర్ధగాని రాజు (35) అనే యువకుడు గ్రామంలోనే టెంట్ హౌస్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా సోమవారం తన కులానికి చెందిన ఇద్దరి దశదినకర్మ కార్యక్రమానికి గ్రామంలోని మహాసముద్రం చెరువు కట్టకు తలనీలాలు తీసుకోవడానికి వెళ్లారు. తలనీలాలు తీసుకుని స్నానం కోసం చెరువులోకి దిగిన రాజు ప్రమాదవశాత్తు నీట మునిగారు. వెంటనే కుటుంబ సభ్యులు నీట మునిగిన రాజును బయటకు తీయడంతో అప్పటికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకొని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కూతుర్లు విక్షిత హాసిని, కొడుకు నితిన్ ఉన్నారు.

## గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు



**-మణుగూరులో మెగా జాబు మేళ ప్రాజెక్ట్ అధికారి, బి రాహుల్....**

**భద్రాచలం, అక్టోబర్ 13. ( మన వార్త ప్రతినిధి ).**
నిరుద్యోగ గిరిజన యువకులు, యువతులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో మెదక్ ఐటిసి, ఇంటిగ్రేటెడ్ కన్స్యూమర్ గూడ్స్ మాన్యుఫాక్చరింగ్ అండ్ లాజిస్టిక్స్ (ఐసిఎంఎల్) గండుపల్లి, మెదక్ సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు ఐటిఐ ప్రాంగణంలో ఈ నెల 15న మెగా జాబు మేళా నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇంటర్ వృత్తిపరమైన కోర్సులు లేదా ఐటిఐ పూర్తిచేసిన, వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల మధ్య ఉన్న అభ్యర్థులు మిషన్ ఆపరేటర్ పోస్టులకు అర్హులని ఆయన తెలిపారు. ఎంపిక ప్రక్రియలో గిరిజన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వెల్లడించారు. మొత్తం 40 ఖాళీలు ఉన్నాయని, ఎంపికైన అభ్యర్థులు మెదక్ జిల్లాలోని ఐసిఎంఎల్-ఐటిసి యూనిట్‌లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. గిరిజన సమాజానికి ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందించే ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాహుల్ సూచించారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో కేంద్రీయ విద్యాలయం కోసం భవనం మరమ్మతులపై కలెక్టర్ ఆదేశాలు




**కొత్తగూడెం, అక్టోబర్ 13, ( మన వార్త ప్రతి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం తరగతులను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించేందుకు అవసరమైన భవన మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనందఖని భవన సముదాయం పరిశీలించారు. తాత్కాలిక తరగతి గదులుగా వినియోగించే ఈ భవనంలో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సూచించిన మార్పులు, సౌకర్యాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని ఆయన ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి, కొత్త విద్యా సంవత్సరం మొదలుకల్లా కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను ఆదేశించారు. పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, ఇంజనీరింగ్ విభాగ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు. తర్వాత కలెక్టర్ పట్టణ గురుకుల పాఠశాల (బాలురు)ను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. విద్యార్థుల అవసరాలను తనకు నేరుగా తెలియజేయాలని, సంబంధిత స్పెషల్ ఆఫీసర్ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.....**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 13 (మన వార్త ప్రతినిధి)** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన



అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మానేరు వాగులో ప్రమాదవశాత్తు మునిగి వ్యక్తి మృతి...



**ఇల్లంతకుంట,అక్టోబర్ 13 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు గ్రామ శివారులో మానేరు వాగులో ప్రమాదవశాత్తు మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం,మృతుడు పోత్తూరు గ్రామానికి చెందిన బండారి వెంకటయ్య (48) హమాలీ కూలీగా పనిచేస్తూ,గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు.ఆదివారం సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో హమాలీ పని ముగించుకుని స్నానం చేయటానికి గ్రామ శివారులోని మానేరు వాగు వద్దకు వెళ్లి తిరిగి రాలేదు.సోమవారం ఉదయం గ్రామస్థులు వాకింగ్‌కు వెళ్లగా వాగులో మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.వాగు ఒడ్డున మృతుడి సైకిల్,బట్టలు కనిపించాయి.మృతుడి భార్య బండారి లక్ష్మి ఫిర్యాదు మేరకు అదనపు ఎస్సై జి.లక్పతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# రాజన్న దర్శనాలపై ఆలయ ఈవోకు వినతిపత్రం అందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



**వేములవాడ అక్టోబర్ 13 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగిస్తూనే ఆలయ పరిసరాల్లోనే భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించాలని కోరుతూ బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆలయ ఈఓకు వినతి పత్రం సమర్పించారు. దక్షిణ కాశీగా పేరొందిన రాజన్న ఆలయంలో అభివృద్ధి పేరుతో భక్తులకు దర్శనాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే తీసుకున్న నిర్ణయం కోట్లాది మంది భక్తులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ఆయన అన్నారు. రాజన్నను దర్శించుకోకుండా భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే అని, దర్శన భాగ్యం లేకుంటే ఆలయ శక్తి తగ్గుతుందనే ఆందోళన భక్తుల్లో ఉందని తెలిపారు. బీజేపీ ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకుని దర్శనం కల్పిస్తూనే సమాంతరంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే జిల్లా శాఖ డిమాండ్ అని స్పష్టం చేశారు. కాశీ విశ్వనాథ్, కేదార్‌నాథ్, అయోధ్య రామ మందిరం, శబరిమల వంటి ప్రసిద్ధ ఆలయాల పునర్నిర్మాణ సమయంలో దర్శనాలు కొనసాగించారని, యాదాద్రిలో సైతం బాలాలయం ఏర్పాటు చేసి భక్తులను దూరం చేయలేదనే చారిత్రక సాక్ష్యాలను ఆయన గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క వేములవాడలో మాత్రమే దర్శనాన్ని నిషేధించడం సరికాదన్నారు. రాబోయే దీపావళి, సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తులు రాజన్న దర్శనానికి వస్తారని, మూలవిరాట్టును దర్శించుకునే అవకాశం లేకుండా నిషేధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో రాజన్న దర్శనాన్ని నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై హిందూ సమాజం ఆగ్రహంతో ఉందని, ఇతర ఆలయాల అభివృద్ధిలో అనుసరించిన సాంప్రదాయాలనే ఇక్కడ కూడా అమలు చేయాలని బీజేపీ కోరుతోందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, రాజరాజేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తుల మనోభావాలను గౌరవించాలని విజప్తి చేశారు. లేనిపక్షంలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా బీజేపీ ఉద్యమిస్తుందని, జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని గోపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలోపెరిగిన భక్తుల రద్దీ...

**వేములవాడ అక్టోబర్ 13 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి



ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొుక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు తీర్చుకున్నారు. పరివార దేవతలను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరిస్తున్నారు.

# వెంకటేశ్వర్ పల్లి లో కోట లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు



**వెంకటాపూర్ అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి**
న రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం ఈరోజు వెంకటాపూర్ మండల్ మల్లయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్ల పల్లిలో కోట లక్ష్మి గారు ఇటీవల కాలంలో అనారోగ్యం తో మరణించారు. కావున మల్లయ్య పల్లి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని అందజేసి, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నం సుమన్ ఉపాధ్యక్షులు పోరిక బలరాం,జర్పుల హేము, H తిలక్,Ch రమేష్, ఖమ్మం రాజు, యూత్ సభ్యులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థలం కోసం తాహసిల్దార్ మాలతి కి వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం నాయకులు



**చిన్న శంకరంపేట అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి)**
బాబు జగ్జీవన్ రామ్ విగ్ర నిర్మాణానికి స్థలం ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ మాలతికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ స్టేషన్ ఎదురుగా సర్వేనెంబర్ 345 లో ఉన్న 5 గుంటలు భూమిని బాబు జగ్జీవన్ రాం విగ్ర నిర్మాణానికి స్థలం ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కి దళిత సంఘ నాయకుల చేతుల మీదుగా వినతిపత్రం అందించామన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తి గల్ల రామచంద్ర , అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొంట దుర్గా పతి, మురళి మాదిగ, సంఘాన్ని సంజీవ్, మండల కార్యదర్శికర్రె సత్తయ్య, జనార్ధన్, బందెల సిద్ధ రాములు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 (మన వార్త ప్రతినిధి)**
**కొత్తగూడెం:** చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం, చంద్రుగొండ మండలం అబ్బుగూడెం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (_2) ప్రాంతంలో 2016 జులై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్ బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా సిబ్బందితో కలిసి వెళ్ళారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడగా, దాని గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించారు. అనంతరం సమీప ప్రాంతంలో మరో చిరుత పులి మృతదేహం కూడా కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు. అయితే మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువై, ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి, విశ్వశాంతి వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.

# క్వారీ నిర్వాహకుల అధీనంలో 163 వ నేషనల్ హైవే



**-పార్కింగ్ అడ్డాగా మార్చడంతో భారీ గుంతలు,రేగిమాకు బ్రిడ్జి డ్యామేజ్..**
**-చూచి చూడనట్టు వ్యవరిస్తున్న ఎన్ ఎచ్ ఇంజనీర్లు,అధికారులు...**
**వాజేడు అక్టోబర్ 13 మనవార్త**
163 వ జాతీయ రహదారినీ టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్ లు లారీల నిలుపుదల చేయు పార్కింగ్ స్థలంగా ధర్జా నిలుపుదల చేస్తున్నారు.క్వారీల నిబంధనల ప్రకారం ఇసుక క్వారీలో లోడింగ్ కొరకు వచ్చు లారీలను ఎన్నిరోజులైన లోడింగ్ చేయు వరకు నిలుపుదల చేయుటకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి.లారీలను నేషనల్ హైహే నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహకులు హైవే పైన ఇసుకను డంపింగ్ చేసి, లోడింగ్ చేస్తూ, లోడింగ్ కు వచ్చిన లారీలను ప్రతిరోజు జాతీయ రహదారిపైన నిలుపుదల చేస్తున్నారు.లారీ డ్రైవర్లు మద్యం మత్తులో లారీనీ వేగంగా నేషనల్ హైహే పై పార్కింగ్ కు తీసుకెళ్తుండడంతో రేగిమాకు బ్రిడ్జి కి తగలడంతో సైడ్ నిర్మించిన దిమ్మ పగిలిపోయింది. టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్లు జాతీయ రహదారినీ ధ్వంసం చేస్తున్న జాతీయ రహదారి ఇంజనిర్లు, అధికారులు చూచిడనట్లు వ్యవరిస్తున్నారు.జాతీయ రహదారినీ పరిరక్షించాల్సిన అధికారులు, ఇంజనీర్లు టేకులగూడెం క్వారీ దగ్గర జాతీయ రహదారిపై భారీ గుంతలు,పగుళ్ళు, రేగిమాకు బ్రిడ్జి డ్యామేజ్ అయినా చూచిచుడనట్లు ఉండడం వెనుక ఆంతర్యం ఏంటని వాజేడు మండల ప్రజలు చర్చించుకుటున్నారు.

# మడిపల్లిచెల్పూర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పై రైతుల ఆందోళన...

**- పాత ప్లానింగ్‌నే అమలు చేయాలంటూ విజ్ఞప్తి..**

**జమ్మికుంట, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం మడిపల్లి చేల్పూర్ గ్రామాల మధ్య రైల్వే గేటు వద్ద ప్రతిపాదిత



ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై వివాదం చెలరేగింది. ఈ సందర్భంగా ఆర్డిఓ , కలెక్టరేట్ లకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే అధికారులు ప్రారంభంలో రూపొందించిన పాత ప్లానింగ్ ప్రకారం ఎవరికి నష్టం కలగకుండా, ప్రభుత్వ రహదారి మార్గంలోనే నిర్మించేందుకు సర్వే పూర్తి చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.అయితే, ఇద్దరు వ్యక్తులు స్వప్రయోజనాల కోసం ప్రాజెక్టను అడ్డుకుంటున్నారని, దీని వలన రెండు గ్రామాల రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్థుల వివరాల ప్రకారం అప్పటి రాష్ట్ర మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో సుమారు రూ 5 కోట్లు వెచ్చించి రహదారి నిర్మాణం, మరో రూ 2 కోట్లతో వాగుపై బ్రిడ్జి పనుల కోసం కేటాయిచారన్నారు. ఈ రహదారిని మడిపల్లి, చేల్పూర్ మాత్రమే కాకుండా ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాములపల్లి, కనగర్తి, జమ్మికుంట మండలంలోని అంకుశంపూర్ గ్రామాల ప్రజలు తరచుగా ఉపయోగిస్తున్నారు అని, ఈ రహదారి ద్వారా హుజురాబాద్ కరీంనగర్ ప్రయాణదూరం సుమారు 12 15 కిలోమీటర్లు తగ్గుతుంది, రైతుల విన్నపం ప్రకారం, పాత ప్లానింగ్ ప్రకారమే బ్రిడ్జి నిర్మాణం జరగాలన్నారు. కొత్త మార్గంలో చేస్తే సుమారు 500 మంది రైతులు అదనంగా 5 కిలోమీటర్లు చుట్టూ తిరగాల్సి వస్తుందని, దీని వలన వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి పత్రం అందజేసి "మడిపల్లి చెల్పూర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పాత ప్లానింగ్ ప్రకారమే నిర్మించాలని, కొద్దిమంది వ్యక్తుల స్వప్రయోజనాల కోసం ప్రజలకు నష్టం కలగనీయకూడదని కోరారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు...




**అండర్ 14 బాలికల కబడ్డీ రెండో స్థానంలో నిలిచిన జమ్మికుంట జట్టు....**

**జమ్మికుంట, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం రోజున ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి అండర్ 14 బాలికల బాలుర కబడ్డీ పోటీలను నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల జట్లు పాల్గొనగా బాలికల కబడ్డీ తిమ్మాపూర్ మండలం మొదటి స్థానం, జమ్మికుంట మండలం రెండో స్థానంలో నిలిచింది. ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కరీంనగర్ జిల్లా వేణుగోపాల్ బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో నుండి జోనల్ లెవల్ కు ఎంపికైనా క్రీడాకారులు పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జోనల్ లెవల్లో పాల్గొంటారు. జమ్మికుంట నుండి బాలికలు కేజీబీవీ జమ్మికుంట సిహెచ్.లాస్య, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి పి.అక్షర, బాలుర కబడ్డీ సెయింట్ థామస్ శ్రావణ్, పాల్గొంటారని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు.రెండో స్థానంలో నిలిచిన బాలికల కబడ్డీ జట్టుకు విద్యార్థులకు ఎంఈఓ హేమలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయని ఉపాధ్యాయులు వీరన్న, శ్రీలక్ష్మి, శ్రీనివాస్, రేణుక, ప్రేమలత,ఉమా,మంగ,తదితరులు పాల్గొన్నారు.

# మూర్ఛవచ్చిన వ్యక్తికి నీళ్లు తాగిస్తున్నారా..!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి.. అయితే కొన్ని ప్రాంతాలలో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి వేడి వాతావరణంలో అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా తీవ్రంగా వీచే వేడి గాలుల వల్ల అధిక ఎండల వల్ల మనిషి డీ హైడ్రేట్ అవుతారు..దీంతో మనిషి మూర్ఛపోయే ప్రమాదం కూడా ఉంది.. గుండె సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి.. అంతేకాదు ఎండల తీవ్రత కారణంగా ప్రజలు స్పృహ తప్పి పడిపోతూ ఉంటారు ..అయితే ఇలా అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్పృహలోకి తీసుకురావడానికి వారికి నీరు తాగించే ప్రయత్నం చేస్తూ ఉంటారు.. ముఖ్యంగా అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్పృహలోకి తీసుకురావడానికి చేయాల్సిన ప్రథమ చికిత్స చాలా మందికి తెలియదు.. అందులో భాగంగానే ఇలా నీళ్లు తాగించే ప్రయత్నం చేస్తారు.. అయితే స్పృహ తప్పిన వారికి నీళ్లు తాగిస్తే ఏం జరుగుతుంది అనే విషయాన్ని వైద్యనిపుణులు స్పష్టంగా తెలియజేశారు .. ఈ క్రమంలోనే కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొన్ని విలువైన మార్గదర్శకాలను విడుదల చేస్తూ ప్రథమ చికిత్స ఎలా చేయాలో వెల్లడించింది.ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ తప్పితే వారికి నీళ్లు ఇవ్వకూడదు.. అపస్మారక స్థితిలో ఉన్న వారికి నీళ్లు తాగించినప్పుడు వారు నీరు సరిగ్గా తాగలేరు.. నీళ్లు కడుపులోకి ప్రవేశించవు.. అలాంటి సమయంలో గుండెల్లో మంటలు రావచ్చు ..శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవవచ్చు. వారి ఆరోగ్యం మరింత దిగజారే అవకాశాలు ఉన్నాయి.. అందుకే స్పృహ లేని వ్యక్తులకు నీళ్లు తాగించే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా చేయకండి.. అపస్మారక స్థితికి చేరుకున్నప్పుడు ముందుగా వారి తలను చేతులతో పైకి లేపాలి. ఆ తర్వాత ముఖం మీద కొన్ని నీళ్లు చల్లాలి.. ఆ తర్వాత శ్వాస తీసుకుంటున్నారా? లేదా ? పల్స్ ఉందా? లేదా ? అని చూడడం తప్పనిసరి .. ఈ రెండు ఉన్నట్టయితే ఇక ఆ వ్యక్తి ఆరోగ్యానికి డోకా ఉండదు. స్పృహ లేని వ్యక్తికి శ్వాస సరిగ్గా రాకపోతే వెంటనే సి పి ఆర్ చేయాలి.. ఇక దీనిని ఎలా చేయాలంటే రోగి యొక్క చాతి మధ్యలో ఎవరైనా సరే తమ రెండు అరచేతులను ఒకదానిపై ఒకటి పెట్టాలి.. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని ఒక నిమిషంలో 100 నుండి 120 సార్లు పుష్ చేయాలి. అలా రెండు మూడు సార్లు చేయడాన్ని ఇక్కడ సిపిఆర్ అంటారు . ఇలా చేయడం వల్ల శరీర భాగాల్లో ఆక్సిజన్ తో కూడిన రక్తం సరఫరా అయి. మనిషి స్పృహలోకి వస్తారు.. వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలి.

# పెరుగులో ఉప్పు, చక్కెర ఏది కలిపి తింటున్నారు?



పాలు, పెరుగు వంటివి తినడం చాలా మందికి ఇష్టం. ఇక అన్నం తిన్న తర్వాత ఒక ముద్ద అయినా పెరుగు తినాలి అనిపిస్తుంది. వేసవి కాలంలో దీని డిమాండ్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇది మన కడుపును చల్లగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అంతే కాకుండా మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది పెరుగు. కొందరు పెరుగులో ఉప్పు వేసి తింటే మరికొందరు చక్కెర వేసుకుంటారు. కొందరు వట్టి పెరుగును మాత్రమే తింటారు. మరి ఉప్పు, చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది అనే వివరాలు ఓ సారి చూసేయండి. పెరుగును ఎలా తినాలి? దీని వల్ల ఫిట్ గా ఉండాలి అంటే ఏం చేయాలో కూడా తెలుసుకుందాం. పెరుగులో ఏది కలుపుకుని తినాలో తెలియక చాలామంది అనుమానంతో ఉంటారు. ఆయుర్వేదం ప్రకారం, మీరు పెరుగులో చక్కెర లేదా ఉప్పు వేయకుండా, సాదాగా తినడానికి ప్రయత్నించండి. ఉప్పు, లేదా చక్కెర ఏది లేకుండా తినకపోతే కాస్త చక్కెరతో తినండి.మధ్యాహ్నం, రాత్రి సమయంలో కాస్త ఉప్పు కలుపుకొని తినండి. మొత్తం మీద రాత్రిపూట పెరుగు తినకుండా ఉండటానికి ట్రై చేయండి. కొందరికి ప్రతిరోజూ పెరుగు తినడం వల్ల సమస్యలు కూడా రావచ్చు. అలాగే పెరుగులో తేనె, నెయ్యి, పంచదార, ఉసిరికాయ కలిపి తింటే ఆరోగ్యం బాగుంటుంది అంటున్నారు నిపుణులు. డయాబెటిక్ ఉన్నవారు చక్కెరకు బదులుగా ఉప్పు కలపుకొని తినాలి. ఉప్పు కలిపి పెరుగును తినడం వల్ల జీర్ణం అవుతుందట. కానీ అధిక రక్తపోటు ఉన్నవారు మాత్రం ఉప్పుతో తినకూడదు అంటున్నారు నిపుణులు. తింటే కచ్చితంగా బీపీ వస్తుందట. స్ట్రోక్, హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం కూడా ఉంది. పెరుగు లస్సీ కూడా వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పెరుగులో చక్కెరను కలిపి తింటే చల్లదనం అంటారు నిపుణులు. దీని వల్ల మీరు వేడి నుండి ఉపశమనం పొందుతారు. దీంతో పాటు శరీరంలో శక్తి వచ్చి తాజాదనాన్ని కలిగిస్తుంది. హైడ్రేషన్ కూడా బాగానే ఉంటుంది . నీటి కొరత ఉండదు. కాబట్టి పెరుగును తినండి. కానీ కాస్త జాగ్రత్తగా తెలుసుకొని తినండి.

# టీ తాగడం వల్ల నల్లగా మారుతారా?



టీని ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. టీ అంటే అందరికీ ఇష్టమే. ఆఫీసులో ఉన్నా ఇంట్లో ఉన్నా టీ మాత్రం ఉదయం సాయంత్రం ఓ సిప్ పడాల్సిందే అంటారు చాలా మంది.మరి టీ తాగడం వల్ల కొందరు రంగు మారుతారు అనుకుంటారు. నిజంగానే టీ తాగితే కలర్ మారుతారా? నల్లగా అవుతారా అనే వివరాలు తెలుసుకుందాం. కొందరు దీనిని నిజం అని అంగీకరిస్తే.. మరికొందరు దీనిని పుకారు అంటారు. మీరు కూడా ఈ విషయంలో అయోమయంలో ఉన్నట్లయితే, ఈ రోజు ఆరోగ్య నిపుణులు ఏమని చెప్పారో ఓ సారి లుక్ వేయండి. టీ తాగడానికి ప్రజల ఛాయతో ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు నిపుణులు. టీ తాగడం వల్ల నల్లగా మారుతారు అనడం కేవలం అపోహ మాత్రమేనట. ఈ విషయంలో సందేహం అవసరం లేదు అంటున్నారు. వ్యక్తుల చర్మ రంగు వారి జన్యుపరమైన కారకాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మీరు ఎంత టీ తాగినా అది మీ ఛాయపై ప్రభావం చూపదు అని తేల్చి చెప్పారు. చాలా వేడిగా ఉన్న టీ తాగడం వల్ల కొన్నిసార్లు పెదవులపై పిగ్మెంటేషన్ ఏర్పడవచ్చు, కానీ టీ పెదవుల రంగును మార్చదు.టీని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్ల లోపం ఏర్పడుతుందని.. అందుకే పరిమితిగా మాత్రమే టీ తాగాలి అని సలహా ఇస్తున్నారు. కొందరు స్కిన్ కలర్ ఫెయిర్ గా ఉండేలా ట్రీట్ మెంట్ తీసుకుంటారు, అయినా కూడా స్కిన్ కలర్ శాశ్వతంగా మార్చుకోలేకపోతారు. కొంత సమయం తరువాత, చర్మం దాని సహజ రూపానికి తిరిగి వస్తుంటుంది. వేసవిలో చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే, ప్రజలు తగిన మోతాదులో నీరు తాగాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలి. ఈ సీజన్లో పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల చర్మం మెరుగుపడుతుంది. ప్రజలు తమ రోజును టీతో ప్రారంభిస్తారు. టీ లేకుండా రోజు అసంపూర్ణంగా అనిపిస్తుంది. అన్ని కాలాల్లో టీ తాగడానికి అందరూ ఇష్టపడతారు.కొందరికి మసాలా టీ అంటే ఇష్టం ఉంటుంది. ఈ టీ తాగడం వల్ల శరీరం, మనస్సు రెండూ చురుకుగా ఉంటాయట.కానీ టీ విషయంలో కాస్త జాగ్రత్త. లిమిట్ గా తీసుకోండి.

# ఈ భాగాలకు నూనె రాయడం వల్ల రోగాలేవీ రావట..!



నూనెను చాలా మంది ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కొందరు నార్మల్ గా ఉపయోగిస్తే కొందరు రోజు కచ్చితంగా ఉపయోగిస్తుంటారు. మరి మీలో ఎంత మంది రోజు నూనెను ఉపయోగిస్తారు?ఏ అవయవాలకు ఉపయోగిస్తుంటారు. కొందరు తలకు కూడా వారానికి ఒకసారి అయినా నూనె పెట్టరు. కానీ కొందరు ప్రతి రోజు పెడుతుంటారు. ఇదెలా ఉంటే శరీరంలోని నాలుగు భాగాలకు మాత్రం కచ్చితంగా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు అంటున్నారు నిపుణులు.తలకు కచ్చితంగా నూనె రాయాలట. ఇలా రాయడం వల్ల మెదడు చల్లబడి మనసు ప్రశాంతంగా ఉంటుందట. ఇక మరొకరకంగా చూస్తే శరీరానికి కూడా నూనెను రాయాలి అంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల సంతోషకరమైన హార్మోన్లు విడుదల అవుతాయట. పడుకునేటప్పుడు మోకాళ్ళకు నూనె రాయాలి అంటారు నిపుణులు. ఇలా చేయడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చుట. చేతులకు కూడా క్రమం తప్పకుండా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల చేతులు పొడిబారకుండా ఉంటాయట. గోళ్ల మీద కూడా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల తేమగా ఉంటూ గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయట. ఇక చాలా మంది తలకు నూనెను మాత్రం క్రమం తప్పకుండా రాసుకుంటారు. కొందరు తలస్నానం చేసేకంటే ముందు రోజు నూనె పెట్టుకుంటారు. కానీ మొత్తం మీద నూనె రాసుకోవడం మాత్రం అలవాటు. గోళ్లకు, తలకు, చేతులకు, మోకాళ్లకు నూనె మాత్రం రాస్తూనే ఉండాలి అంటున్నారు నిపుణులు.

## డార్లింగ్ పెళ్లి కోసం వెయిట్ చేస్తున్నారా?
# అయితే అనుష్క మూవీ చూడాల్సిందే!



అనుష్క శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఇక చాలా రోజుల నుంచి ఈ అమ్మడు చిత్రపరిశ్రమకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కాగా చాలా గ్యాప్ తర్వాత ఈ బ్యూటీ ఘాటీ సినిమాతో తన అభిమానుల ముందుకు రానుంది. మరీ ఈ మూవీ ముచ్చట్లు కొన్ని తెలుసుకుందాం పదండి!సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నారా? డార్లింగ్ పెళ్లి కోసం వెయిట్ చేస్తున్నారా? ఈ రెండు ప్రశ్నలకి ఒకటే జవాబు ఘాటి ట్రైలర్ చూస్తే అర్థమైపోతుంది.. అనుష్క నటించిన ఘాటిలో ఇంతకీ ఏం ఉంది? గ్లామర్ కత్తి పట్టి రపరపలాడిస్తే.. సిల్వర్ స్క్రీన్ మీద నెత్తురోడిస్తే.. విక్టిమ్ క్రిమినల్‌గా మారి లెజెండ్‌గా కనిపిస్తే.. అన్నిటికీ ఒకటే ఆన్సర్ ఘాటి. అనుష్క హీరోయిన్‌గా నటించిన ఘాటి ట్రైలర్ వచ్చేసింది. అనుష్కతో వేదంలాంటి సినిమా చేసిన క్రిష్ జాగర్లమూడి ఈ సారి ఘాటిలో ఏం చెప్పదలచుకున్నారు? చెప్పదలచుకున్న విషయాన్ని మూసిపెట్టి, దాచిపెట్టి ఎందుకు చెప్పడం? ఇదీ కథ అని చెప్పేస్తే పోతుంది కదా అని అనుకున్నట్టున్నారు క్రిష్. ఘాటీ గురించి ఘాటీల ఇబ్బందుల గురించి, ఘాటీ లెజెండ్‌గా మారిన విషయం గురించి, ఎదుర్కొన్న అన్యాయాల గురించి, వాళ్ల జీవితాల్లో కష్టసుఖాల గురించి ట్రైలర్‌లో పూసగుచ్చినట్టు చెప్పేశారు. పనిలో పనిగా సెప్టెంబర్ 5న వచ్చేస్తున్నామంటూ రిలీజ్ డేట్ కూడా ఇచ్చేశారు మేకర్స్. డార్లింగ్ పెళ్లెప్పుడు? అని అంటే.. వెయిటింగ్ అనే డైలాగ్ ట్రైలర్‌లో ఎక్స్ ట్రా అట్రాక్షన్‌గా ఉంది. స్వీటీ సినిమా కోసం చాన్నాళ్లుగా వెయిట్ చేస్తున్న ఫ్యాన్స్ మాత్రం ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ కీ, లుక్స్ కీ, పెర్ఫార్మెన్స్ కీ ఫిదా అవుతున్నారు. సినిమా బ్లాక్ బస్టర్ ఖాయం అంటూ ఆనందపడిపోతున్నారు.

## సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న విద్యా బాలన్



హీరోయిన్స్ చాలా మంది అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలు సందడి చేస్తుండటంతో చాలా మంది ముద్దుగుమ్మలు బడా సినిమాల్లో అవకాశలకోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. స్టార్ డమ్ వచ్చినా కూడా కొంతమంది భామలు అవకాశాల కోసం ఎదురుచూడక తప్పడం లేదు.మాములుగా ఇండస్ట్రీలో నటీనటులుగా రాణించడం అంత ఈజీ కాదు. ముఖ్యంగా హీరోయిన్స్ కు.. వారు అనేక ఇబ్బందులు, సమస్యలు, అవమానాలు సవాళ్లను ఎదుర్కొని.. ఇప్పుడు ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ప్రస్తుతం స్టార్ హెూదాలో ఉన్న తారలు చాలా కాలంగా ఒక్క సరైన అవకాశం కోసం ఎదురుచూసినవాళ్లే.. కొంతమంది స్టార్ డమ్ వచ్చిన తర్వాత కూడా సినిమాలకోసం ఎదురుచూస్తున్నారు. వచ్చిన ప్రతి ఆఫర్ ఉపయోగించుకుని సహజ నటనతో ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తనదైన ముద్రవేసింది. ప్రస్తుతం సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఈ హీరోయిన్ కూడా కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని.. తనను ఐరెన్ లెగ్ అనే ముద్ర వేశారని.. దీంతో రాత్రికి రాత్రే తనను 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారని చెప్పుకొచ్చింది. కట్ చేస్తే ఆమె ఇప్పుడు ఆమె ఇండియా హీరోయిన్.. ఆమె ఎవరంటే.. ఆమె మరెవరో కాదు డర్టీ పిచ్చర్ సినిమాతో ఒక్కసారిగా కుర్రాళ్ల గుండెల్లో బాణాలు దింపిన విద్య బాలన్. గతంలో ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యా బాలన్ మాట్లాడుతూ.. "కెరీర్ మొదట్లో హీరో మోహన్ లాల్ జోడిగా చక్రం సినిమాలో నటించే ఛాన్స్ వచ్చిందని తెలిపింది.. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే ఆ సినిమా అనుకొనికరణల వల్ల ఆగిపోయింది. అందుకు నేను కారణం అంటూ ప్రచారం జరిగింది. దీంతో కొందరు నాపై ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి నాపై విమర్శలు చేశారు.సినిమా మొత్తం ఆ సీన్లే.. దెబ్బకు థియేటర్స్‌లో బ్యాన్.ఆ ఒక్క సినిమా ఆగిపోయిందని తెలిసి..ఐరెన్ లెగ్ అని ముద్ర వేయడంతో రాత్రికి రాత్రే నన్ను 9 ప్రాజెక్ట్స్ నుంచి తొలగించారు. అసలు ఆ సినిమా ఆగిపోవడానికి నేను కారణం కాదు. ఆ సినిమా డైరెక్టర్, మోహన్ లాల్ మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ఆ ప్రాజెక్ట్ ఆపేశారు. కానీ ఆ సినిమా నా కెరీర్ పై ఎంతో ప్రభావం చూపించిందని చెప్పుకొచ్చింది విద్యా బాలన్.. ఈ కామెంట్స్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం విద్యా బాలన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది.

## స్మృతి మంధానకు సిక్స్ ప్యాక్..
# అసలు నిజం ఇదే!



స్మృతి మంధానకు సంబంధించిన ఓ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. ఆ పిక్ లో ప్రాక్టీస్ సెషన్‌లో అలిసిపోయిన స్మృతి మంధాన తన టీషర్ట్ పైకెత్తి ముఖం తుడుచుకుంటున్నట్లుగా ఉన్నట్లు ఉంది. ఈ ఫొటోలో స్మృతి మంధాన ఆబ్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. టీమిండియా మహిళా స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆమె క్రికెట్ కు ఎంతో మంది అభిమానులు ఉన్నారో.. ఆమె అందానికీ అంతే మంది అభిమానులు ఉన్నారు. ఇక కొందరయితే స్మృతిని హీరోయిన్ గా సినిమాల్లో నటించమనీ అడిగిన సందర్భాలు ఉన్నాయి. ఇక ఆమెకు సంబంధించిన ఫొటోలు తరచూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. తాజాగా స్మృతికి సిక్స్ ప్యాంగ్ అంటూ ఓ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ పిక్ ను చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. స్మృతికి సిక్స్ ప్యాకా అంటూ షాక్ అవుతున్నారు. అయితే అది నిజమా, లేక ఫేకా అనేది ఇప్పుడు తెలుసుకుందాం. తాజాగా స్మృతి మంధానకు సంబంధించిన ఓ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. ఆ పిక్ లో ప్రాక్టీస్ సెషన్‌లో అలిసిపోయిన స్మృతి మంధాన తన టీషర్ట్ పైకెత్తి ముఖం తుడుచుకుంటున్నట్లుగా ఉన్నట్లు ఉంది. ఈ ఫొటోలో స్మృతి మంధాన ఆబ్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. మంధాన సిక్స్ ప్యాక్ అంటూ నెటిజన్లు ఈ ఫొటోలను వైరల్ చేస్తున్నారు. అయితే ఇది ఫేక్ ఫొటో అని స్పష్టంగా తెలుస్తోంది. ఏఐ జనరేటెడ్ లేదా ఎడిటింగ్ ఫొటో అని స్పష్టంగా అర్థమవుతోంది. ఏ మహిళా క్రికెటర్ కూడా తమ టీషర్ట్ పైకెత్తి ఆబ్స్ చూపించుకోరనే విషయం తెలిసిందే. అంతేకాకుండా ఇది ఫేక్ ఫొటో అని ఎక్స్ ఏఐ ఫ్లాట్‌ఫామ్ గ్రోక్ స్పష్టం చేసింది. స్మృతి మంధాన సిక్స్ ప్యాక్ సంబంధించిన ఫొటోను ఆమె ఎక్కడా షేర్ చేయలేదని పేర్కొంది. కొందరు ఆకతాయిలు కావాలనే ఈ పిక్ క్రియేట్ చేశారనే విషయం అర్థమవుతుంది. ఇక మహిళా వరల్డ్ కప్ 2025 విషయానికి వస్తే.. ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో స్మృతి మంధాన అదిరిపోయే ప్రదర్శన చేసింది. 80 పరుగులు చేసి.. భారత్ భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. గత రెండు మ్యాచ్ లో విఫలమవుతూ వచ్చిన స్మృతి.. ఆసీస్ మ్యాచ్ తో తిరిగి ఫామ్ లోకి వచ్చింది. దీంతో ఆమె అభిమానులతోపాటు క్రికెట్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆసీస్ మ్యాచ్ లో స్మృతి మంధాన కష్టం వృథా అయింది. ఈ మ్యాచ్ లో భారత్ 3 వికెట్ల తేడాతో పరాజయం చెందింది.

# గెలుపు ముంగిట భారత్

### సిరాజ్ రేర్ ఫీట్.. ఈ ఏడాది అత్యుత్తమ టెస్టు బౌలర్ గా ఘనత..



హైదరాబాదీ ఏస్ పేసర్ మహ్మద్ సిరాజ్ టెస్టుల్లో అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. సోమవారం నాలుగో రోజు వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హెూప్ వికెట్ ను తీసిన అనంతరం ఈ ఏడాది లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా ఈ ఏడాది 8 మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. 1575 బంతులు వేశాడు. రఫ్ గా చెప్పాలంటే 262.3 ఓవర్లను నిలకడగా బౌలింగ్ చేశాడు. మొత్తంమీద 37 వికెట్లను తీశాడు. అతని సగటు 26.91 కావడం విశేషం. ఓవరాల్ గా తను ఈ ఏడాది టెస్టుల్లో 39 మెయిడిన్లు వేశాడు. అలాగే 996 పరుగులను సమర్పించుకున్నాడు. తన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన 6-70 కావడం విశేషం. ఇక 42.56 స్ట్రైక్ రేట్ తో 3.79 ఎకానమీ రేటుతో తను బౌలింగ్ చేశాడు. ఓవరాల్ గా తన ఖాతాలో రెండు నాలుగు వికెట్ల ప్రదర్శన, రెండు ఐదు వికెట్ల ప్రదర్శన ఉన్నాయి.రెండోస్థానంలో...వెస్టిండీస్ తో రెండో టెస్టు కుముందు 36 వికెట్లతో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. తను ఈ ఏడాది 9 మ్యాచ్ లు ఆడి, 276.4 ఓవర్లు వేశాడు. సగటు 28.63 కాగా, 47 మెయిడిన్లను వేశాడు. ఇక వెస్టిండీస్ తో జరుగుతున్న రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్ ను కొనసాగించిన వెస్టిండీస్ సోమవారం నాలుగో రోజు 118.5 ఓవర్లలో 390 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. సెంచరీలతో సత్తా...ఇక ఈ మ్యాచ్ లో నాలుగో రోజు బ్యాటింగ్ చేసి, ఓపెనర్ జాన్ క్యాంబెల్ (199 బంతుల్లో 115, 12 ఫోర్లు, 3 సిక్సర్లు), షాయ్ హెూప్ (214 బంతుల్లో 103, 12 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీలతో సత్తా చాటారు. మూడో వికెట్ కు వీరిద్దరూ కలిసి 177 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో టీమిండియా ముందు 100ం రన్స్ టార్గెట్ ఉంచగలిగింది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, జస్ ప్రీత్ బుమ్రాకు మూడేసి వికెట్లు దక్కాయి.



అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్.. ఆటముగిసేసరికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ (8) త్వరగా ఔటవగా, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ (25 బ్యాటింగ్), వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (30 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంకా విజయానికి భారత్ కు 58 పరుగులు కావాలి. తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన భారత్.. రెండు టెస్టుల సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ కు మంగళవారం ఆఖరిరోజు. దాదాపు లంచ్ విరామం లోపలే ఈ మ్యాచ్ ఫలితం తేలే అవకాశం ఉంది. ఇక తొలి ఇన్నింగ్స్ ను భారత్ 5 వికెట్లకు 518 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జైస్వాల్ (175) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మరోవైపు తమ తొలి ఇన్నింగ్స్ లో విండీస్ 248 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో 270 పరుగుల లీడ్ ఇండియాకు దక్కింది. అనంతరం బ్యాటింగ్ మొదలుపెట్టిన భారత్ రెండో 63 పరుగులకు ఒక వికెట్ను కోల్పోయింది. మంగళవారం భారత్ కు గెలుపు లాంఛనంగా మారనుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com